



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డీస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 24, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-


# రేపటి నుంచి శాసనసభ సమావేశాలు

**అక్షర విజేత,వెలగపూడి**

ఎఏపి శాసనసభ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభ కానున్న సందర్భంగా ఈ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు .ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

-మిగతా2లో

- ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష
- కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30గంటలకు
- ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు
- ముఖ్యమంత్రి కార్యాలయంలోనే భేటీ కావాలి
- పోలీసు శాఖకు సహకరించాలి





# స్టేడియంలో సినీ,రాజకీయ నాయకుల సందడి

**అక్షర విజేత,దుబాయ్**

దుబాయ్ వేదికగా నేడు ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ జరుగుతోంది. ఇండియా వర్సెస్ పాక్ జట్ల మధ్య పోటీ కావడంతో ఉత్కంఠబరితంగా మ్యాచ్ సాగుతోంది. ఈ మ్యాచ్‌ను లైవ్‌లో చూడడానికి పలువురు సినీ ,రాజకీయ సెలబ్రెటీలు స్టేడియానికి వెళ్లారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ , మెగాస్టార్ చిరంజీవి,

-మిగతా2లో

# పడవ బోల్తా ... ఆరుగురు మైనర్ లు మృతి



వివరాలు2లో..

# తలపై జీలకర్ర బెల్లం... పరీక్ష రాసిన నవవధువు



**అక్షర విజేత,తిరుపతి**

ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 175 సెంటర్లలో ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. 92,250 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. దీనికోసం ఏపీపీఎస్సీ ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు చేసింది. అయితే, ఓ నవవధువు తలపై జీలకర్ర బెల్లంతో పరీక్షలకు హాజరుకావడంతో అందరూ

-మిగతా2లో

# గ్రూప్-2 మెయిన్స్‘ కీ ‘ విడుదల

**అక్షర విజేత,వెలగపూడి**

నేడు నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ ‘ ఇనిషియల్ కీ’ ని ఏపీపీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థులకు ఏమైన ప్రశ్నలు, సందేహాలు ఉంటే https://portal-psc.ap.gov.in/ వెబ్సైట్లో ఫిర్యాదులు చేయవచ్చు.ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు అభ్యంతరాలు చెప్పేందుకు అవకాశం ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

**92 శాతం హాజరు**

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు

- 92 శాతం హాజరు 2023 డిసెంబర్ 7న 899 పోస్టులకు నోటిఫికేషన్
- పరీక్ష నిర్వహణను దెబ్బతీసేందుకే వాయిదా డిమాండ్ ఏపీపీఎస్సీ

-మిగతా2లో




# యుజీసీ నెట్ ఫలితాలు విడుదల

**అక్షర విజేత, న్యూఢిల్లీ**

యుజీసీ నెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ (JRF), వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత కోసం ఏటా 2సార్లు యూజీసీ నెట్ అర్హత పరీక్షను నిర్వహిస్తుంది. మొత్తం 85 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు జరుగుతుండగా.. యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఫలితాలు ఆదివారం ఉదయం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది.పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక

-మిగతా2లో



# నాలుగు కాళ్లతో జన్మించిన కోడి పిల్ల

**అక్షర విజేత, పెద్దవూర**

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన కూన్ రెడ్డి నారాయణరెడ్డి జయమ్మ దంపతులు పెంచుకుంటున్న కోళ్లలో ఒక కోడి 04 కాళ్ల కోడి పిల్లకు జన్మనిచ్చింది. వారు పెంచుకుంటున్న ఒక కోడిని పొదుగేయగా శుక్రవారం పది పిల్లలు బయటికి వచ్చాయి. అందులో ఒక కోడి పిల్ల నాలుగు కాళ్లతో

# రేపే అకౌంట్లలోకి పీఎం కిసాన్ నిధులు

**అక్షర విజేత, హైదరాబాద్:**

పీఎం కిసాన్ 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం రేపు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనుంది. బిహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగే కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోడీ నిధులు విడుదల చేస్తారు. దేశంలోని 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.22వేల కోట్లు జమ చేయనున్నారు. కాగా తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 70లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.1,460 కోట్లకుపైగా నిధులు విడుదల కానున్నాయి.



# తలపై జీలకర్ర బెల్లం... పరీక్ష రాసిన నవవధువు

ఆసక్తిగా గమనించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఈ దృశ్యం కనిపించింది. తిరుపతికి చెందిన నమితకు ఆదివారం తెల్లవారుజామున వివాహమైంది. ఉదయాన్నే పరీక్ష ఉండడంతో తలపై జీలకర్ర బెల్లం, పెళ్లి దుస్తులతోనే ఎగ్జామ్ సెంటర్‌కు వచ్చేసింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# యుజీసీ నెట్ ఫలితాలు విడుదల

వెబ్‌సైట్ https://ugcnet. nta.ac.in/లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎన్టీయే తెలిపింది. యూజీసీ నెట్‌కు సంబంధించిన 'కీ' ఫిబ్రవరి 3న విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 6.49 లక్షల మంది హాజరవ్వగా.(JRF), అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం 5,158 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ అడ్మిషన్‌కు 48,161 మంది, పీహెచ్‌డీ కోసం 1,14,445 అర్హత సాధించారు .

# రేపటి నుంచి శాసనసభ సమావేశాలు

**సమావేశపు ముఖ్యాంశాలు:**

గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభలో హాజరు కావాల్సి ఉంటుంది.బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు పాసులు జారీ చేయబడవు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. కావున, వారు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే భేటీ కావాలి. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలీసు శాఖకు సహకరించాలని అందరినీ కోరారు.

# నాలుగు కాళ్లతో జన్మించిన కోడి పిల్ల

ఉండి మిగతా కోడి పిల్లల లాగే తల్లి కోడి వెంట తిరుగుతోంది. నాలుగు కాళ్ల కోడిపిల్ల జన్మించడంతో గ్రామస్థులు తండోపతండాలుగా తిలకించేందుకు వస్తున్నారు. ఈ విషయమై ఆదివారం వెటర్నరీ డాక్టర్‌ను నులక నాగార్జున్ రెడ్డిని సంప్రదించిగా.. జన్యుపరమైన వ్యాధి కారణంగా ఇలాంటివి జరుగుతుంటాయని పేర్కొన్నారు.

# పడవ బోల్తా ... ఆరుగురు మైనర్ లు మృతి



**అక్షర విజేత,పాట్నా**

బీహార్ లోని వైశాలిలోనేటి రాత్రి పడవ బోల్తా పడి ఆరుగురు మైనర్ లు చెరువులో మునిగి చనిపోయారు. ఈ సంఘటన వైశాలి ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు, గజఈతగాళ్ల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఇద్దరు పిల్లలను చెరువు నుండి బయటకు తీశారు. కుటుంబ సభ్యులు వారిని హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. అయితే వారు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. నీటిలో మునిగిపోయిన మిగిలిన పిల్లల కోసం ప్రత్యేక బృందాలు సహాయక కొనసాగిస్తున్నారు.ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో పిల్లలు చనిపోయిన కుటుంబాల ఇళ్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు పిల్లలందరూ పడవలో సెల్ఫీలు తీసుకుంటున్నారు.దీంతో ఒక్కసారిగా పడవ మునిగిపోయింది. ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం కోసం పంపారు.వైశాలి జిల్లాలోని భగవాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతాప్ టాండ్‌లోని లాల్‌పురా గాంధీ మైదాన్ చెరువు వద్ద ఈ సంఘటన జరిగింది. ఇక్కడ సెల్ఫీ తీసుకుంటూ 6 మంది పిల్లలు నీటిలో మునిగి చనిపోయారు. ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే భగవాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో, చెరువులో మునిగిపోయిన వారికోసం గాలిస్తున్నారు.కాగా గల్లంతైన వారిని ప్రతాప్ టాండ్ షేర్పూర్ నివాసితులుగా గుర్తించారు. 15 ఏళ్ల ప్రియాంషు కుమార్, 17 ఏళ్ల వికాస్ కుమార్ లను లోతైన నీటి నుండి బయటకు తీశారు. మిగిలిన నలుగురు కోసం చెరువులో గాలిస్తున్నారు.

# స్టేడియంలో నారా లోకేష్‌తో పాటు సినీ,రాజకీయ నాయకుల సందడి





డైరెక్టర్ సుకుమార్ స్టేడియంలోన కూర్చొని లైవ్‌లో మ్యాచ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.చిరంజీవి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిణి రెడ్డితోపాటు స్టేడియంలో ఫొటోలు దిగి సందడి చేశారు. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి.ఏపీ మంత్రి నారా లోకేశ్, ఎంపీ కేశినేని చిన్ని, ఫిల్మ్ డైరెక్టర్ సుకుమార్ తదితరులు కూడా టీమిండియా జెర్సీని ధరించి భారత జట్టును ఎంకరేజ్ చేస్తున్నారు.

# గ్రూప్-2 మెయిన్స్‘ కీ ‘విడుదల

దరఖాస్తు చేసుకున్న 92,250 మంది అభ్యర్థుల్లో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో 92శాతం మంది హాజరయ్యారని ఏపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు.

**అభ్యర్థుల నిరసనలు**

పరీక్ష వాయిదా వేయకుండా నిర్వహించడంపై ఏపీపీఎస్సీ తీరుపై కొందరు అభ్యర్థులు అభ్యంతరం తెలిపారు.. పరీక్షకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు.గ్రూప్-2 నోటిఫికేషన్‌లోని రోస్టర్ విధానంలో పొరపాట్లు జరిగాయనేది కొందరు అభ్యర్థుల ప్రధాన వాదన. ఈ క్రమంలోనే.. ఏపీలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు.

గత వైసీపీ ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇవ్వగా అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ తమకు మద్దతు ఇచ్చిందని.. రోస్టర్ విధానంలోని పొరపాట్లు సరిచేయాలని డిమాండ్ చేసిందని గుర్తు చేశారు.

కానీ.. ఎం ఎల్ సీ ఎన్నికలు రావడంతో గ్రూప్- 2 మెయిన్స్ వ్యవహారం సైడ్ అయిపోయిందని ఆరోపించారు. గ్రూప్- 2 నోటిఫికేషన్‌లో జీవో 77 అమలు చేస్తున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపిందని.. ఈ జీవో ప్రకారం మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయొద్దని ఉన్నప్పటికీ మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఈ రోస్టర్ విధానాన్ని సరి చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. అవేమీ పట్టించుకోకుండా గ్రూప్-2 మెయిన్స్ నిర్వహించారని అభ్యర్థులు మండిపడుతున్నారు.

**పరీక్ష నిర్వహణను దెబ్బతీసేందుకే వాయిదా డిమాండ్- ఏపీపీఎస్సీ**

ఇదిలావుంటే.. అభ్యర్థుల ఆరోపణలపై ఏపీపీఎస్సీ ఏపీపీఎస్సీ కీలక వ్యాఖ్యలు చేసింది. పరీక్ష నిర్వహణను దెబ్బతీసేందుకే మెయిన్స్‌కు క్వాలిఫైకాని కొందరు వాయిదా కోరారని ఆరోపించింది. ఈ నోటిఫికేషన్ రద్దు చేస్తే మళ్లీ కొత్తగా పరీక్ష రాసేందుకు అవకాశం పొందాలనుకుంటున్నారంటూ.. ఈ వ్యవహారంలో కోచింగ్ సెంటర్లపైనా అనుమానం వ్యక్తం చేసింది.

రోస్టర్ పాయింట్ల విషయాన్ని నోటిఫికేషన్‌లో చెప్పలేదని.. గ్రూప్-2 మెయిన్స్‌పై హైకోర్టు మార్గనిర్దేశం ప్రకారమే వెళ్తున్నట్లు తెలిపింది. పరీక్ష సకాలంలో జరగకపోతే నిజమైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, కష్టపడిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని స్పష్టం చేసింది. దాంతోపాటు.. ఎన్నికల దృష్ట్యా కోడ్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

2023 డిసెంబర్ 7న 899 పోస్టులకు నోటిఫికేషన్

ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 899 పోస్టులు భర్తీ చేసేందుకు 2023 డిసెంబర్ 7న గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షను గత ప్రభుత్వం నిర్వహించింది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల హడావుడి జరగడంతో మెయిన్స్ ఆగిపోయింది. ఈ క్రమంలో.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక మెయిన్స్ నిర్వహణకు ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఫిక్స్ చేసింది. అయితే.. కొన్ని లోపాలు ఉన్నాయనే ఆరోపణలతో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు డిమాండ్ చేయగా.. అవేవీ పట్టించుకోని ఏపీపీఎస్సీ పరీక్షను యథాతథంగా నిర్వహించింది.

ఏపీ వ్యాప్తంగా 175 పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ ఏర్పాటు చేసింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటలకు పేపర్-2 పరీక్ష జరిగింది.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**అక్షర విజేత,నంద్యాల**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, లు కలిసి బ్రమరాంబ స మల్లికార్జున స్వాముల వరకు పట్టు వస్త్రాలను సందర్శించారు.ఈ పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ రాజకుమారి జాయింట్

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

అనుసరించి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాసరావు ఆలయ పండితులు అర్చక స్వాములు వేద పండితులు మంత్రికి శాసనసభ్యులకు స్వాగతం పలికారు. ఎంతో చారిత్రిక ప్రసిద్ధి పొందిన శ్రీశైల క్షేత్రంలో చక్రవర్తులు, రాజులు రాజవంశీయులు ఎందరో పట్టు వస్త్రాలను సమర్పించారని ప్రతీక ఉంది. ఈ సాంప్రదాయం అనుసరించే ప్రతి ఏడాది ప్రభుత్వం తరపున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించే ఆనవాయితీ ఉంది.

**మల్లికార్జున స్వామి కి కనకదుర్గమ్మ పట్టు వస్త్రాలు%**

%మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాల ను పురస్కరించుకొని శ్రీ శైలం దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ పట్టు వస్త్రాలను ఆదివారం శాస్త్రక్తంగా సమర్పించారు. పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన ఆలయ అధికారులను శ్రీ శైలం ఆలయ దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస రావు, వేద పండితులు, అర్చకులు విజయవాడ నుండి విచ్చేసిన బృందాన్ని స్వాగతించి, ఆలయ మర్యాదలతో ఆలయం లోనికి తోడ్కొని వెళ్లారు. పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమం లో విజయవాడ ఆలయ స్థానాచార్య శివ ప్రసాద శర్మ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి వేడుకల్లో పురాతన శివలింగానికి ప్రత్యేక పూజలు

- పూజాకార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించండి
- ఆహ్వానితులు తాతిరెడ్డి వీరారెడ్డి, గ్రామప్రజలు.



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

చారిత్రాత్మక పురాతన దేవాలయాలకు, పురాతన విగ్రహాల పుట్టినిల్లు అయిన నెల్లూరు జిల్లా అని పలువురి కవుల చేతిరాతలలో లికించబడ్డ కొన్ని నగ్నసత్యాలకు ప్రత్యక్ష రూపమే నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని పాత అల్లంపాడు గ్రామ సమీపాన స్వయంగా వెలసిన పురాతన శివలింగం అని చెప్పుకోవడంలో ఏమాత్రమూ అతిశయోక్తి లేదు. కాలక్రమేనా అప్పటి ఆచార వ్యవహారాలు ఆనవాయితీలు మరుగుడు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తుల అందరి సహకారంతో గ్రామానికి చెరువలో ఉన్న వాగు పక్కన స్వయంగా వెలిసిన శివలింగాన్ని ఇటీవల గ్రామస్తులందరూ తిరిగి ప్రతిష్టాపన కార్యక్రమం మహోత్సవం చేసి తమ దైవభక్తిని చాటుకున్నారు.పాత అల్లంపాడు గ్రామంలో గ్రామపెద్దలు తాతిరెడ్డి వీరారెడ్డి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 26 వ తేదీన తెల్లవారు జామున అభిషేకం నిర్వహించి పిమ్మటే నవరంజమేళాల్లతో గంగమ్మ దేవత దగ్గరనుండి గంగజాలం తో అభిషేకం నిర్వహించబడునని తదుపరి స్వామివారి పూజా కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ అదేవిధంగా శివరాత్రి పండుగ నాడు రాత్రి 12 నుండి 108 లీటర్ల పాలతో ప్రత్యేకమైన లింగోద్భవ అభిషేక మహోత్సవ కార్యక్రమం, రాత్రి పలు భజన కార్యక్రమాలు నిర్వహించబడును అని కావున భక్తులందరూ పై పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ప్రతీ ఒక్కరూ తీర్ధప్రసాదాలు స్వీకరించి ఆ పరమ శివుని యొక్క ఆశీస్సులు పొందగలరని వారు కోరారు.



# ద్వారబంధాల చంద్రయ్య వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, దేవరపల్లి**

1879 రంప విప్లవ తిరుగుబాటు నాయకుడు, అల్లూరి సీతారామరాజు కంటే 50 సంవత్సరాల ముందే మన్యంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాలలో స్వాతంత్రోద్యమాన్ని మొదలుపెట్టి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ద్వారబంధాల చంద్రయ్య వర్ధంతి సందర్భంగా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండల కేంద్రం బిహెచ్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సువర్ణ రాజు ద్వారబంధాల చంద్రయ్య కి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్చార్జి డి సువర్ణరాజు మాట్లాడుతూ

చంద్రయ్య చేసినటువంటి త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా భావితరాలకు ఆయన కీర్తి అర్థమయ్యే విధంగా చంద్రయ్య విగ్రహాలను ఉభయ గోదావరి జిల్లాలలో మరియు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ప్రధాన నగరాలలో ద్వారబంధాల చంద్రయ్య విగ్రహాలను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు , రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి ని కలిసి ద్వారబంధాల చంద్రయ్య చరిత్ర దశ దశల వ్యాపించే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వినతి పత్రాలు అందజేశా మని సువర్ణ రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు , దేవరపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాట్నం గణేష్ మండల ఉపాధ్యక్షులు చప్పటి శివనాగ ప్రసాద్ , నాని , చిన్ని మధు, జే కె. , తాతబ్బాయి, ఆదిత్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# వైభవంగా బంగారమ్మ తీర్థ మహోత్సవం



**అక్షర విజేత సింహాచలం:**

అప్పన్న సోదరి, అడవివరము తో పాటు ఏడు గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ బంగారమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు,ప్రతి ఏటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు,ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించి ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు,సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,అలాగే అప్పన్న మెట్ల మార్గంలో ఉన్న సింహాద్రి నాథుడు నిజరూప విగ్రహం వద్ద శ్రీనుబాబు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామి ని దర్శించుకున్నారు.

# కుప్పంలో పత్రిక స్వేచ్ఛ లేదు

**కేంద్ర మాజీ మంత్రి డా. చింతా మోహన్**




**అక్షర విజేత కుప్పం ఫిబ్రవరి 23:**

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పత్రిక స్వేచ్ఛ లేదని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో విలేకరుల మీద కేసులు పెట్టడం అత్యంత దారుణమన్నారు. కుప్పంలో పత్రిక స్వేచ్ఛ లేదని, జర్నలిస్టులపై కేసులు పెట్టి ఆంక్షలు విధించడం ఏంటంటూ ప్రశ్నించారు. 24 గంటల్లో జర్నలిస్టులపై విధించిన ఆంక్షలు, కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలుసో తెలియదో అని వ్యాఖ్యానించారు.

# నేడు( సోమవారం) మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం నందు మండల పరిషత్ అధ్యక్షులు లగుడు శ్రీనివాస్ అధ్యక్షతన కోట నందూరు మండలంలో జరుగు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష మరియు అమలు పనితీరుపై సమీక్షంచుట జరుగును. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్193(8) ప్రకారం 90రోజులలోపు సర్వసభ్య సమావేశం నిర్వహించవలసినది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోఉన్నందున 24-02-2025( సోమవారం) నిర్వహించు సర్వసభ్య సమావేశం నందు ఏవిధమైన మండల తీర్మానాలు జరగవు. మండల స్థాయి అధికారులతో సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమంలపై సమీక్ష మాత్రమే జరుగును.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరు కావాల్సింది కోరుచున్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులు రాజ శేఖర్ ను గెలిపించండి



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం నియోజవర్గ శాసన సభ్యురాలు దివ్య ఆదేశంతో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ తుని నియోజకవర్గం తుని మండలం చే వూరు గ్రామాలలో ఓటర్ల ల ను అభ్యర్థి స్తున్న తుని నియోజకవర్గం సినియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, సుంకర పావని, ఆరుగురు నరసింహులు, గంటల చిన్నారావు, దూలం మురళి , బంటుపల్లి అన్వేష్, యనమల బాల గోవిందు, పోక్కుర్తి శీను, కొల్లు శ్రీను, బుద్దాల నాని, కోల్లు వెంకట్, సూర్యచంద్ర, టిడిపి జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని గెలిపించండి

## ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు



గోపాలపురం అక్షర విజేత,

కూటమి ప్రభుత్వం బలపరిచిన గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని ఓటు వేసి గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కోరారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయాన్ని కోరుతూ ఎమ్మెల్యే ఆదివారం గోపాలపురంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేట్ వాటర్ ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోటే సాధ్యపడుతుందన్నారు రాష్ట్రంలో స్వర్ణాంధ్ర పాలన రావాలంటే కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రొంగల సత్యనారాయణ, కూనపోము ప్రసాద్, భూ రెడ్డి వాసు, వడ్లమూడి రమేష్, కొర్లపాటి రాము, ఉండవల్లి దుర్గాప్రసాద్, పడమటి శ్రీను, దుగ్గిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేటలో మెగా వైద్య శిబిరం

గోపాలపురం అక్షర విజేత,




గోపాలపురం నందు నాడుపల్స్ హాస్పిటల్ రాజమండ్రి మరియు ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కొయ్యలగూడెం వారి సంయుక్త ఆధ్వర్యంలోకీ. శే. జయవరపు వెంకటరత్నం అప్పయమ్మ గారి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ క్యాంపు నందు పల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నరహరిశెట్టి సతీష్, గైనకాలజిస్ట్ డాక్టర్ భాగ్యలక్ష్మి, పెడియాట్రిక్స్ డాక్టర్ చక్రపాణి, ఆర్థోపెడిక్స్ డాక్టర్ నాగర్జున పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు 230 మందుకి రక్త పరీక్షలు ,ఈసీజీ మరియు 2%ని వఎష్ట్రశీ%, గుండె స్కానింగ్ నిర్వహించి. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపు నందు13 మందికి సర్జరీ అవసరమని వారికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచితంగా నిర్వహిస్తామని తెలియజేశారు.ముఖ్య అతిథులుగా హెూత సీతారామశాస్త్రి గారు, హెూత వీరభద్ర రావు గారు పాల్గొన్నారు.

# కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం




అక్షర విజేత కుప్పం ఫిబ్రవరి 23 :

కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా నటుడు, జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది, ఆటో రాంప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని కళాశాల పత్రికను ఆవిష్కరించారు. వీరు విద్యార్థులతో కలిసి సినీ కామెడీతో పంచ్ డైలాగ్ తో అలరించారు. హైపర్ ఆది మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఇంతటి చక్కటి ఆహ్లాదారకరమైన వాతావరణంతో విద్యను అభ్యసించడం అదృష్టమన్నారు. కళాశాల చైర్మన్ బిసి నాగరాజు మాట్లాడుతూ అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దు తున్నామన్నారు. 24వ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందకరమన్నారు. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ విద్యా రంగంలో ఆధునిక సాంకేతికతను గరిష్టంగా వినియోగిస్తూ చక్కటి మౌలిక సదుపాయాలతో అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు కళాశాల వార్షిక నివేదికన సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మహా శివరాత్రికు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి డీఎస్పీ ఉపేంద్ర బాబు సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. సమీక్షా

అక్షర విజేత ఎమ్మిగనూరు

మహా శివరాత్రి సందర్భంగా నందవరం మండలం గురుజల శ్రీ రామలింగేశ్వరా స్వామి మహా క్షేత్రంలో అన్ని ఏర్పాటు పై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీటి వసతి, విద్యుత్, ప్రత్యేక బస్సులు, పరిశుభ్రత, పోలీసులు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. ఆదేశించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదని, కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వచ్చే భక్తులకు మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. గుంతలు లేకుండా రోడ్డులు, అగ్నిమపక వాహనం వాహనం ఏర్పాటు చేయాలాన్నారు. అదే విదంగా హెల్త్ క్యాంప్ పెట్టాలన్నారు. గజ ఈతగాలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ గురుజల రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నీ ఆహ్వానించారు.

గంజిళ్ల బడేసా స్వాము వారి ఉరుసు ఏర్పాట్లుపై సమీక్షాగోనెగండ్ల మండలం గంజిళ్ల గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ బడేసాహెబ్ స్వాములు వారి ఈనెల 5,6వ తేదీల్లో జరిగే ఉరుసు ఏర్పాట్లు పై అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, ఉరుసులో భక్తుల రద్దీ కారణంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం టీడీపి నాయకులు గంజిళ్ల బడేసాహెబ్ స్వాముల వారి ఉరుసు మహెూత్సవంకు ఆహ్వానించారు.



# రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిశెట్టి రమేష్ నేషనల్ సెక్రటరీ పేరం శివ నాగేశ్వరావు

అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి



రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈరోజు అనగా 23 న గాంధీనగర్, శ్రీ రామ ఫంక్షన్ హాల్ నందు జరిగింది, పేరం శివ నాగేశ్వరావు నేషనల్ సెక్రటరీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని నిరంతరం ప్రజల్లో తిరుగుతామని అంబేద్కర్ ఆశయాలని ముందుకు తీసుకెళ్తూ బలహీన వర్గాలకు అండగా ఉంటానని తెలియజేశారు మరియు రామిశెట్టి రమేష్ నీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ కేంద్రమంత్రి రామదాసు అథవాలె ఉత్తర్వులు జారీ చేశారు అని పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ పత్రిక సముఖాన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్కా జయరాజు, ఫణింద్ర,మిరియాల వెంకట రామయ్య, బెజవాడ సాంబయ్య, రాము, సాంబశివరావు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి మండల నాయకుడు పరామర్శించిన పంచాయతీ స్థానికులు

అక్షర విజేత ద్వారకాతిరుమల



గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ స్థానికులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు ఇటీవలే గుండెపోటు వచ్చి సెంటెన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో విజయవాడలో శస్త్ర చికిత్స జరిగింది హాస్పటల్లో నుండి డిశ్చార్జ్ చెయ్యి ఇంటి సేద తీరుతున్నా ఆ విషయం తెలిసి ఈరోజు ఆయన నివాసానికి వెళ్లి అతను కుటుంబ సభ్యులందరినీ పరామర్శించిన ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ నాయకులు జుత్తిగ శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు జుత్తిగ ఆది విష్ణు జుత్తిగ సుబ్రహ్మణ్యం తదితరులు శ్రీను మాట్లాడుతూ మీకు మేమున్నాము ఆ భగవంతుడు తోడుంటారు నీవు భయపడకు ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు